| Article Date | Headline / Summary | Publication |
|---|---|---|
| 20 Feb 2026 | Policy for NRIs | Eenadu |

**నేను పాత కారు కొనుగోలు చేశాను. దీనికి థర్డ్ పార్టీ బీమా పాలసీ తీసుకున్నాను. పూర్తి స్థాయి పాలసీని తీసుకోవడం అవసరమా?**

కారుకు సంబంధించిన సాధారణ నిర్వహణ ఖర్చులను భరించడం సాధ్యమే. కానీ, అకస్మాతుగా జరిగే ప్రమాదాలు లేదా ప్రకృతి వైపరీత్యాల కారణంగా భారీగా ఖర్చయ్యే అవకాశం ఉంది. ఇలాంటి ఆర్థిక పరమైన సమస్యల నుంచి పూర్తిస్థాయి మోటార్ బీమా కాపాడుతుంది. మన దేశంలో చట్టప్రకారం థర్డ్ పార్టీ లయబిలిటీ బీమా తప్పనిసరి. ఇది కేవలం ఇతరులకు లేదా వారి ఆస్తికి జరిగిన నష్టాన్ని మాత్రమే భరిస్తుంది. సొంత కారు మరమ్మతులకు వర్తించదు. మీ కారు వయసు, ప్రస్తుత మార్కెట్ విలువ, రిస్కు తీసుకునే మీ సామర్థ్యంపై పూర్తిస్థాయి పాలసీకి మారాలా వద్దా అనేది నిర్ణయించుకోవాలి. బాగా పాత కారు లేదా తక్కువ విలువున్న కార్ల పాలసీకి చెల్లించే ప్రీమియంతో పోలిస్తే, పెద్దగా ప్రయోజనాలు ఉండకపోవచ్చు. కానీ, మీ కారుకు చెప్పుకోదగ్గ విలువ ఉంటే, ఊహించని ఖర్చుల నుంచి పూర్తి రక్షణ కోరుకుంటే, కాంప్రహెన్సివ్ బీమా తీసుకోడమే ఉత్తమం. దీంతోపాటు, రోడ్ సైడ్ అసిస్టెన్స్, ఇంజిన్ ప్రొటెక్షన్‌లాంటి రైడర్లనూ చూడొచ్చు. బీమా సంస్థను ఎంచుకునేటప్పుడు ప్రీమియం ఒక్కటే కాకుండా, విస్తృత నెట్‌వర్క్, చెల్లింపుల చరిత్రలాంటివీ చూడాలి. పాలసీ పత్రాలను జాగ్రత్తగా చదివి, వర్తించేవి, వర్తించనివి చూసుకోవాలి.

– **రాకేష్ కౌల్**, చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ (రిటెయిల్ బిజినెస్), బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్